మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి

బుధవారం 10 జూలై 2024 పేజీలు 8




- మహిళా శక్తి క్యాంటీన్ ప్రారంభం
- మహిళా సంఘాలకు రూ॥ 334 కోట్ల చెక్కు పంపిణీ
- రూ॥ 396.06 కోట్ల అభివృద్ధి పనులకు శంఖుస్థాపనలు
- జిల్లా అభివృద్ధి సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

## ప్రజల సహకారంతో మహబూబ్‌నగర్..

# మరింత అభివృద్ధి

**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్ న్యూస్ :** ప్రజల సహకారంతో మహబూబ్‌నగర్ ను మరింత అభివృద్ధి చేస్తాము అని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. జిల్లాల పర్యాటనల భాగంగా మహబూబ్‌నగర్‌లో మంగళవారం ఆయన జిల్లా అభివృద్ధిపై సమీక్ష నిర్వహించారు. రాష్ట్ర మంత్రులు దామోదర రాజ నర్సింహ్మా, ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావ్‌తో కలిసి కలెక్టరేట్‌ల్లో సిఎం సమీక్షలో పాల్గొన్నారు. సాగునీటి ప్రాజెక్టులు, వైద్య ఆరోగ్య శాఖ, విద్య శాఖల పనితీరుపై సుధీర్ఘంగా చర్చించారు. మహబూబ్‌నగర్ పర్యటనకు విచ్చేసిన ముఖ్యమంత్రికి ప్రజా ప్రతినిధులు, అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కలెక్టరేట్‌లో వన మహెూత్సవంలో భాగంగా సిఎం మొక్కలు నాటారు. రూ॥ 15 లక్షల వ్యయంతో ఐ.డి.ఒ.సి లో ఏర్పాటు చేసిన ఇందిర మహిళా శక్తి క్యాంటీన్ ను ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం చేశారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని 3680 మహిళా సంఘాల గ్రూపులకు రూ॥ 334.02 కోట్ల చెక్కును మహిళా సంఘాల సభ్యులకు అందజేసారు. పాలమూరు యూనివర్సిటీలో రూ॥ 42.40 కోట్లతో వివిధ అభివృద్ధి పనులను ప్రారంభించారు. రూ॥ 13 కోట్ల 44 లక్షల పనులు శంఖుస్థాపన చేశారు. ఎంవీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రూ॥ 10 కోట్లతో బాలికల హాస్టల్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.



దేవరకద్రలో రూ.6.10కోట్లతో ప్రభుత్వ డిగ్రీ కళాశాల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. మహబూబ్ నగర్ రూరల్ లో రూ.3.25 కోట్లతో కేజీవీబీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. గండీడ్ లో రూ.6.20 కోట్లతో కేజీవీబీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. పాలమూరు యూనివర్సిటీలో రూ.13.44 కోట్లతో ఎస్టీపీ, అకాడామిక్ బ్లాక్, గ్యాలరీ పనులకు శంకుస్థాపన చేశారు. మహబూబ్‌నగర్ మున్సిపాలిటీలో రూ.37.87 కోట్లతో సీసీ రోడ్లు, స్టోరేజ్ ట్యాంక్ పనులకు శంకుస్థాప చేశారు. మహబూబ్ నగర్ మున్సిపాలిటీలో రూ.276.80 కోట్లతో ఎస్టీపీ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సమీక్ష సమావేశంలో ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డా. జిల్లెల చిన్నా రెడ్డి, ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ సలహా దారులు ఎ.పి. జితేందర్ రెడ్డి, ఎంపిలు డా॥ మల్లు రవి, డికె అరుణ,

మిగతా 2లో






## దమ్ముంటే బావ, బామర్ది

# దీక్షకు కూర్చోండి

- పరీక్షలు వాయిదా అన్న పడుతాయి, మీ ప్రాణాలైన పోతాయి
- పేద విద్యార్థులను రెచ్చ గొట్టడం సరికాదు
- కష్టపడ్డ కాంగ్రెస్ కార్యకర్తలకే నామినేటేడ్ పదవులు
- త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికలు
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్ న్యూస్ :** గ్రూఫ్-1, 2, ఇతర పరీక్షలు వాయిదా వేయాలంటు కొంతమంది కోచింగ్ సెంటర్ల దాలారులతో కుమ్మక్కై పేద విద్యార్థులను నిరహార దీక్షలకు ఉసిగొల్పడం సరికాదు అని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల బలహీనతలను ఆసరాగా చేసుకొని కోచింగ్ సెంటర్ల నిర్వాహకులను లబ్ది చేకూర్చి తద్వార రాజకీయ ప్రయోజనాలు పొందాలనుకోవడం సోచనీయం అన్నారు. మంగళవారం మహబూబ్‌నగర్‌లో పర్యటించిన ముఖ్యమంత్రి ఎయస్‌యన్ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో కాంగ్రెస్ ముఖ్య నాయకుల, కార్యకర్తల సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ బావా, బామర్దులు, కెసిఆర్, హరీష్‌రావులకు దమ్ముంటే విద్యార్థులకు కాకుండా తామే ఆర్ట్స్ కళాశాల ముందు నిరహార దీక్షలు చేయండి అని దీంతో పరీక్షలు వాయిదా అయిన పడుతాయి, మీ ప్రాణాలైన పోతాయి అంటు ఆగ్రహం వ్యక్తం చేశారు. దాదాపు కొన్ని సంవత్సరాలుగా పరీక్షలు జరుగకా నిరుద్యోగ యువకులు వయస్సు మల్లుతుందని ఆయన విచారం వ్యక్తం చేశారు. జ్యాబ్ క్యాలెండర్ ప్రకారం ఉద్యోగ

మిగతా 2లో

## అనుమతుల పేర ప్రకృతిని

# కొల్లగొట్టుతున్న గుత్తేదారులు

- పట్టించుకోని అధికారులు
- కల్వకుర్తి - జడ్చర్ల ప్రధాన రహదారి పక్కన ఉన్న కొండకు అనుమతులు
- మట్టి తరలింపులో నిబంధనలు బేఖాతరు
- తీయాల్సిన దానికంటే ఎక్కువగానే మట్టి తరలించారు



**ఊర్కొండ, మేజర్‌న్యూస్:** అనుమతుల పేర ప్రకృతి సంపదను కొల్లగొట్టుతున్న అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని, నిబంధనలు తుంగలో తొక్కి మట్టి తరలిస్తున్న అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు గా వ్యవహరిస్తుండ టంతో మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా

మిగతా 2లో

## మరింత అభివృద్ధి

(మొదటి పేజీ తరువాయి)



స్థానిక శాసన సభ్యులు యెన్నం శ్రీనివాస రెడ్డి, నాగర్ కర్నూల్ శాసన సభ్యులు కుచుకుళ్ళ రాజేష్, అచ్చంపేట వంశి కృష్ణ, కల్వకుర్తి శాసన సభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డి, షాదనగర్ శాసన సభ్యులు వీర్లపల్లి శంకర్, వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి, మక్తల్ శాసన సభ్యులు వాకిటి శ్రీహరి, నారాయణ్ పేట పర్ణిక రెడ్డి, గద్వాల శాసన సభ్యులు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి, అలంపూర్ శాసన సభ్యులు విజేయుడులు, పరిగి శాసన సభులు టి. రాంమోహన్ రెడ్డి, ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ విజయేందర్ బోయి పాల్గొన్నారు.

## దమ్ముంటే బావ, బామర్ది దీక్షకు కూర్చోండి

(మొదటి పేజీ తరువాయి)



అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి రాగానే బిజెపి, టిఆర్‌యస్ పార్టీలు ఒక్కటై ప్రభుత్వాన్ని పడగొట్టే ప్రయత్నం చేశారు అని విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు ప్రతిపక్షాలకు బుద్ధి చెప్పి మెజార్టీ స్థానాలు గెలిపించాలన్నారు. త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటాము అని సియం వెల్లడించారు. రాష్ట్రంలోని కార్పొరేషన్లు, మున్సిపాలిటిలు, నగర పంచాయితీలు, జిల్లా పరిషత్‌లు, మండల పరిషత్‌లు, ఎన్నికలు జరుపుకొని కష్టపడిన కార్యకర్తలను న్యాయం జరిగేలా చూస్తాము అని హామీ ఇచ్చారు. ఈ బాధ్యత ఎమ్మెల్యేలపై పెడుతాము అన్నారు. గత ఎన్నికల్లో కష్టబడి పనిచేసిన కార్యకర్తలను గుర్తించి వారికి నామినేటెడ్ పదవులు కట్టపెడతాము అన్నారు. టిఆర్‌యస్‌ను విడిచి కాంగ్రెస్‌లో పలువురు ఎమ్మెల్యేలు చేరుతుండగా కెసిఆర్, కెటిఆర్, హరీష్‌రావులు ఏడుస్తున్నారు అని గతంలో తమ కాంగ్రెస్ ఎమ్మెల్యేలలను కెసిఆర్ గద్దల్లాగా ఎత్తికెల్లినప్పుడు ఏడుపు గుర్తుకు రాలేదా అని ప్రశ్నించారు. ఈ సమావేశంలో రాష్ట్ర మంత్రులు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజ నర్సింహ్మా, జూపల్లి కృష్ణారావు, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నెంబర్ ప్లేట్ లేని వాహనాలను సీజ్

## - ఎస్సై జగన్మోహన్



**లింగాల,మేజర్ న్యూస్:** నెంబర్ ప్లేట్లు లేకుండా బండి నడిపే వారి యొక్క వాహనాలను సీజ్ చేస్తామని ఎస్సై జగన్మోహన్ హెచ్చరించారు. మంగళవారం లింగాలలో జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ ఉత్తర్వు ప్రకారం వాహనాలను తనిఖీ చేశారు. ఈ నెంబర్ ప్లేట్లు లేనిది మరియు మైనర్ డ్రైవింగ్ గల మొత్తం 20 వాహనాలు సీజ్ చేసినట్లు తెలిపారు.నెంబర్ లేని వాహనాలకు నెంబర్ ప్లేట్లు వారి సొంత అమౌంట్ తో బిగించుకోమని చెప్పగా పోలీస్ వారు సూచన మేరకు 15 బండ్లు నెంబర్ ప్లేట్లు పెట్టుకోవడం జరిగింది. ఇకపై ఎవరైనా మైనార్లకు వాహనాలు ఇచ్చినచో లేదా నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడిపినతో బండ్లు సీజ్ చేయడం జరుగుతుందన్నారు.

# మాకు టీచర్లు కావాలి సారు

- రోడ్డుపై ధర్నా చేస్తున్న అయ్యవారిపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు
- ఇంటర్నెట్ లేక నిరుపయోగంగా ఇన్ ట్రాక్టివ్ ప్లాట్ ప్యానెల్స్
- ప్రభుత్వ పాఠశాలలో టీచర్ల కొరత వల్ల కార్పొరేట్ స్కూళ్ల వైపు మొగ్గు







**చిన్నంబావి మేజర్ న్యూస్:** సరిపోయినంత టీచర్లను ఇవ్వాలంటూ విద్యార్థులు వారి తల్లిదండ్రులు రోడ్డెక్కిన ఘటన చిన్నంబావి మండలంలో చోటుచేసుకుంది. అయ్యవారిపల్లి ఉన్నత పాఠశాలలో 69 మంది విద్యార్థులకు కలిపి కేవలం ఒక ప్రధానోపాధ్యాయులు మరియు వ్యాయమ ఉపాధ్యాయుడు మాత్రమే ఉన్నారని ఉపాధ్యా యులు లేక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని గత విద్యా సంవత్సర కాలంలో కూడా హిందీ, ఇంగ్లీష్, సోషల్ సబ్జెక్టులకు టీచర్లు లేకున్నా ఆ గ్రామ సహకారంతో వాలంటీర్లను పెట్టుకొని స్కూలు నడిపారు. ఈ విద్య సంవత్సరం విద్యార్థుల సంఖ్య బట్టి కనీసం ఆరుగురు టీచర్లు అవసరం పడుతుంది. దీంతో గతంలో తల్లిదండ్రులు టీచర్ల కొరత గురించి విద్యాశాఖాధికారుల దృష్టికి తీసుక వెళ్లిన ఫలితం లేకుండా పోయింది. దీంతో అయ్యవారిపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులు మంగళవారం తరగతులు బహిష్కరించి, తల్లిదండ్రులతో గ్రామస్తులు కలిసి రోడ్డెక్కి ధర్నా చేశారు. టీచర్లను వెంటనే భర్తీ చేయాలంటూ నినాదాలు చేశారు. అనంతరం విద్యార్థుల ర్యాలీతో ఎంఈవో కార్యాలయానికి చేరుకుని వినతిపత్రం అందించారు. విద్యార్థి తల్లిదండ్రులు మాట్లాడుతూ మండలంలో ప్రతి ప్రభుత్వ పాఠశాలల్లో టీచర్ల కొరత ఉందని, వెంటనే టీచర్లను భర్తీ చేయాలని డిమాండు చేశారు. అదేవిధంగా మండలంలోని బెక్కెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలకి విద్యార్థుల తల్లిదండ్రులు వెళ్లి పరిశీలించగా గణితం,ఇంగ్లీష్,తెలుగు,హిందీ టీచర్ల కొరత ఉందని ప్రస్తుతం ఉన్న టీచర్లతోనే అన్ని సబ్జెక్టు లు బోధిస్తున్నారని విద్యార్థులకు పూర్తి న్యాయం జరగటంలేదని వాపోతున్నారు. ఒక్కొక్క ప్రభుత్వ స్కూల్ కు కొన్ని లక్షలు ఖర్చు పెట్టి ప్రభుత్వం డిజిటల్ ఇంటరాక్టివ్ ప్లాట్ ప్యానెలను విద్యార్థులకు తెరపై పాఠాల బోధనకే కాదు గ్రీన్ ఛాక్ బోర్డుగా ఇది ఉపయోగపడుతుందని ఏర్పాటు చేసింది కానీ దానికి అవసరమైన ఇంటర్నెట్ సౌకర్యం ఏర్పాటు చేయలేదు దానివల్ల టీచర్ల మొబైల్ ఫోన్ ద్వారా వాటికి కనెక్ట్ చేసి వాటి ద్వారా పిల్లలకు కొంత వరకు బోధన చెప్పే ప్రయత్నం చేస్తున్నరని విద్యార్థుల తల్లిదండ్రులు చెప్పుకొచ్చారు. ప్రభుత్వ పాఠశాలలో టీచర్ల కొరత వల్ల తల్లిదండ్రులకు ఆర్థిక స్థోమత సరిపోకున్న పిల్లల భవిష్యత్ పై దెబ్బ పడకూడదని కార్పొరేట్ మెట్లు ఎక్కుతున్న వైనం చిన్నంబావి మండలంలో కళ్ళకు కట్టినట్టు కనపడుతుంది. దీనిపై డిఈఓ, ఎంఈఓ ప్రత్యేక దృష్టి పెట్టి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి విద్యార్థులకు తగిన న్యాయం చేయాలని గ్రామాలలోని యూవకులు కోరారు. ఎంఈఓ లక్ష్మణ్ నాయక్ అయ్యవారిపల్లి ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత ఉన్నది వాస్తవమేనని టీచర్ల కొరత ఉందని మా పై అధికారి డిఈఓ కి తెలియజేశామని వారం రోజుల్లో సమస్య పరిష్కరిస్తామని తెలిజేశారు.

## ప్రభుత్వ పాఠశాలలో స్మార్ట్ క్లాస్ రూమ్‌ను ప్రారంభించిన సినీనటి మంచు లక్ష్మి ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి






**నారాయణపేట మేజర్ న్యూస్:** నారాయణ పేట మండల పరిధిలోని కొల్లంపల్లి గ్రామంలో టీచ్ ఫర్ చెంజ్ మరియు వెని రావు ఎ.ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్మార్ట్ క్లాస్ రూమ్ ను మంగళవారం ప్రముఖ నటి మంచు లక్ష్మి ఫౌండర్ రత్న రెడ్డితో పాటు చిట్టెం ఎమ్మెల్యే డా చిట్టెం పర్ణిక రెడ్డి ప్రారంభించారు కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# అనుమతుల పేర ప్రకృతిని కొల్లగొట్టుతున్న గుత్తేదారులు

(మొదటి పేజీ తరువాయి)



ఊర్కొండ మండల కేంద్రంలోని కల్వకుర్తి–జడ్చర్ల ప్రధాన రహదారి పక్కనే ఉన్న కొండ నుండి కల్వకుర్తి బై పాస్ రహదారి నిర్మాణం కోసం 10 వేల మెట్రిక్ టన్నుల మట్టి తరలింపుకు అనుమతులు పొందారు. దాంతో అనుకున్న దానికంటే ఎక్కువగా తరలిస్తున్న అధికారులు పట్టించుకోవడం లేదని పరిసర ప్రాంత రైతులు విమర్శిస్తున్నారు. అనుమతులు గోరంత, తవ్వేది కొండంత అంటూ మండల అధికారుల తీరుపై వి మర్శలు వెల్లువెత్తుతున్నాయి. 167 జాతీయ రహదారి పక్కనే ఉండటంతో నిబంధనలు పాటించలేదని అధికారుల తీరుపై పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అను మతుల పేరా అక్రమ తవ్వకాలను చేపడుతూ నిబం ధనలు పాటించడం లేదని, తీ యాల్సిన మట్టి కంటే ఎక్కువ తీస్తున్నారని అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించు కోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. జాతీయ రహదారి (కల్వకుర్తి– జడ్చర్ల) 167 పక్కనే కొండను కింది భాగంలో మట్టి తీస్తుండటంతో పైన ఉన్న పెద్ద రాళ్లు ఎక్కడ వచ్చి తమపై పడుతాయోనని ప్రయాణికులు భయాందోళనకు గురవుతున్నారు. పగలు, రాత్రి తేడా లేకుండా కల్వకుర్తి బై పాస్ రోడ్డుకు మట్టి తరలిస్తున్న వారిపై చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. రోడ్డు పక్కనే ఉన్న కొండకు మైనింగ్ ఇవ్వడం ఎంత వరకు సమంజసం అని ప్రశ్నిస్తున్నారు. మొక్కలు పెంచడానికి కోట్ల రూపాయలు వేచిస్తున్న ప్రభుత్వం కొండపై ఉన్న పచ్చటి చెట్లను తీసివేస్తున్న నోరు ఎందుకు మెదపడం లేదని అధికారుల తీరుపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అభివృద్ధి పేర కొండలు, గుట్టలు నాశనము చేయడమే కాకుండా, ప్రభుత్వ పెద్దల అండ ఉందని ప్రశ్నించిన వారిపై దాడులు చేయడానికి సైతం వెనుకడడంలేదు. ఇంత పెద్ద ఎత్తున మట్టి తరలిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న తీరుపై ప్రజలు ఆందోళనలకు సిద్ధం అవుతున్నారు. ప్రజాగ్రహానికి గురి కాకముందే మట్టి తరలింపు ఆపాలని పలువురు కోరుతున్నారు.

## రైతు భరోసా సహాయం తక్షణమే అందించాలి

**దామరగిద్ద మేజర్‌న్యూస్:** తెలంగాణ ప్రభుత్వం గత10 సంవత్సరాలుగా రైతులకు పేట్టు బడి సహాయం కింద ఏడాదికి 10 వేల చొప్పున రైతు బందు అందించేది తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి మేము వస్తె ప్రతి రైతుకూ ఎకరా నికి 15 వెలు పెట్టుబడి సహాయం అందిస్తామని చెప్పడం జరిగింది ఈ వర్షకాలం సీజన్ ప్రారంభమై నేటికీ నెల15 రోజులు గడుస్తున్న రైతు భరోసా సహాయం ఇంతవరకు అందకపోవడం పట్ల రైతులు ప్రైవేట్ అప్పులు తీసుకొని తమపంటల కు పెట్టుబడి పెట్టుకుంటున్నారు ప్రభుత్వం వర్షాకాలం దాటి నెల రోజులు అయి పోయిన కూడా రైతు భరోసా ఇవ్వకపోవడం పట్ల రైతులు ప్రభుత్వం పైతీవ్ర ఆగ్ర హం వ్యక్తం చేస్తున్నారు ప్రభుత్వం కమిటీల పేరుతో కాలయాపన చేయడం సరికా దని రైతు సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు తక్షణమే వర్షాకాలం సీజన్ కు సంబంధించిన రైతు భరోసా నిధులు విడుదల చేయాలని రైతులు కోరుతున్నారు.

## ఎబివిపి 75 వ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమం



**ధన్వాడ మేజర్‌న్యూస్:** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఎబివిపి 75 వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ధన్వాడ మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ముందుగా మాదారం రవికుమార్ గౌడ్ జండా ఎగడవేయడం జరిగింది ఈ కార్యక్రమంలో హిందువాహిని జిల్లా అధ్యక్షులు సుదర్శన్ గౌడ్ మాట్లాడుతూ ఎబివిపి విద్యార్థులకు అండగా ఉంటూ విద్యార్థులు యువకులు దేశభక్తి జాతీయ భావాలను తయారు చేస్తూ అదేవిధంగా ఎబివిపి మండల నాయకులు బాలరాజ్ నవీన్ కార్యకర్తలు శివ, శ్రీహరి భాను సాయి రవి బీజేవైఎం నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి కురుమూర్తి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు శ్రీనివాస్ గౌడ్‌కు ఘన సన్మానం



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా బండారు శ్రీనివాస్ గౌడ్ రెండవసారి నియామకం కావడంతో మంగళవారం కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్ ఆధ్వర్యంలో పుష్పగుచ్చం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సమన్వయకర్త లక్కాకుల సతీష్ కుమార్, వ్యాపారవేత్త ఎస్ఎల్ఎన్ రమేష్, అంగడి నరేందర్, జర్నలిస్ట్ శ్రీనివాస యాదవ్, శ్రేయోభిలాషులు చంద్రపాల్ రెడ్డి, రామ్ రెడ్డి, గోనూరు రాజు, ఏర్పుల రవి యాదవ్, వినోద్ గౌడ్, ఖాజా బాబా, నరేందర్ గౌడ్, మాజీ జడ్పిటిసి బస్తీరాం, ఆర్యవైశ్య సంఘం నేత బాదం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## అన్ని గ్రామాలకు ఆర్టీసీ బస్సులు నడపాలని డిపో మేనేజర్‌ను కలిసిన పిడిఎస్‌యు నాయకులు




**నారాయణపేట మేజర్‌న్యూస్:** నారాయణపేట జిల్లా మండలంలో కోట కొండ, అభం గాపూర్, బండ కొండ తిరుమలాపూర్,పగిడిమారి,జిలాల్పూర్ గ్రామాలకు నిలిపివేసిన ఆర్టీసీ బస్సులను నడిపించాలనీ ఆర్టీసీ డిపో మేనేజర్ లక్ష్మీ సుధాకు పిడీఎస్‌యు ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు మయిపాల్, లక్ష్మణ్, ప్రవీణ్, నవీన్ వెంకటేష్, ప్రసాద్, అనిల్, రాజు సుశాంత్ తోపాటు మిగతా నాయకులు పాల్గొన్నారు.

## సినీ నటి మంచు లక్ష్మిని కలిసిన ధన్వాడ కాంగ్రెస్ నాయకులు



**ధన్వాడ మేజర్ న్యూస్ :** పేద విద్యార్థులకు స్మార్ట్ క్లాస్ రూమ్ సంబంధించిన పరికరాలు అందించిన సినీనటి మంచు లక్ష్మి నీ ధన్వాడ మండలం కాంగ్రెస్ నాయకులు కలిసి కృతజ్ఞతలు తెలిపారు. కలిసిన వారిలో కేంచే నరేందర్, రాఘవేందర్ రెడ్డి ఆనంద్ గౌడ్, కెన్చే జయప్రకాష్ కర్లీ గోపి, నరేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత : ఎంపీడీవో జానయ్య





**కృష్ణ మేజర్‌న్యూస్:** ప్రకృతి పరిరక్షణకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించాలని ఎంపీడీవో జానయ్య అన్నారు. మంగళవారం మండల పరిధిలోని తంగిడిగి,హిందూపూర్ గ్రామాలో వన మహోత్సవంలో భాగంగా గ్రామస్తులకు వివిధ రకాల మొక్కలు పంపిణీ చేశారు. అనంతరం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ఆవరణలో ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ పంపిణీ చేసిన మొక్కలు పొలాల గట్ల మీద ,ఇంటి పరిసరాల్లో నాటాలని సూచించారు. పచ్చదనంతోనే పర్యావరణ పరిరక్షణ సాధ్యమని, వర్షాలు సమృద్ధిగా కురుస్తాయని తెలిపారు. వాతావరణంలో పెరుగుతున్న కాలుష్యాన్ని నివారించాలంటే మొక్కలు పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందన్ని వివరించారు. భవిష్యత్తు తరాల కోసం ప్రతి ఒక్కరూ బాధ్యత తో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని చెట్ల ఆవశ్యకతను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ విజయలక్ష్మీ, ఎస్ ఓ శాలిని, స్పెషల్ ఆఫీసర్ లక్ష్మణరావు, పంచాయతీ కార్యదర్శులు వీరేష్, మహేష్, మాజీ సర్పంచ్ లక్ష్మీనారాయణ గౌడ్, ఫీల్డ్‌అసిస్టెంట్ నర్సిరెడ్డి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా ఏబీవీపీ 76వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు - ఏబీవీపీ అచ్చంపేట పట్టణ కార్యదర్శి మొక్తాల శంతన్



**అచ్చంపేట అర్బన్ మేజర్ న్యూస్:** జ్ఞానం శీలం ఏకతల ద్వారా వ్యక్తి నిర్మాణం జరిగి దేశాన్ని మళ్ళీ విశ్వ గురువుగా పునస్థాపన చేస్తామని ఏబీవీపీ అచ్చంపేట పట్టణ కార్యదర్శి మొక్తాల శంతన్ తెలిపారు. మంగళవారం ఏబీవీపీ 76వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా అచ్చంపేట పట్టణంలోని ఆదర్శ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన వేడుకలలో పాల్గొన్నారు అనంతరం వారు మాట్లాడుతూ వేల సంవత్సరాలుగా భారతదేశం ప్రపంచానికి విశ్వ గురువుగా ఉందని నలంద, తక్షశిల లాంటి విశ్వవిద్యాలయాల్లో విదేశీ విద్యార్థులు వచ్చి ఇక్కడ విద్యను అభ్యసించేవారని విదేశీ దురాక్రమణదారుల వల్ల అవి నాశనం అయ్యాయని మళ్లీ భారతదేశాన్ని సాంస్కృతిక వైభవాన్ని పునర్నిర్మించడమే లక్ష్యంగా ఏబీవీపి పని చేస్తుందని తెలిపారు. స్వామి వివేకానందను ఆదర్శంగా తీసుకుని విద్యార్థులు విద్యారంగ సమస్యలపైన ఏబీవీపీ అనేక సంవత్సరాలుగా ఎన్నో పోరాటాలు చేసి 50 లక్షల మంది సభ్యత్వంతో దేశంలోనే అతిపెద్ద జాతీయవాద విద్యార్థి సంస్థగా నిలిచిందని పేర్కొన్నారు. దేశ విపత్తుల సమయంలో ఎమర్జెన్సీ సమయంలో పాకిస్తాన్, చైనా యుద్ధాల సమయంలో ఏబీవీపీ సైన్యానికి, దేశానికి వెన్నుదన్నుగా నిలిచిందని జాతీయతాభావంతో, దేశభక్తితో ప్రతి విద్యార్థి సమాజంలో మంచి పౌరులుగా ఎదిగి దేశాభివృద్ధికి పాటుపడాలని అన్నారు. ప్రతి విద్యార్థి అఖిల భారతీయ విద్యార్థి పరిషత్‌లో చేరి దేశాన్ని మళ్ళీ విశ్వ గురువుగా నిలబెట్టడంలో తమ వంతు పాత్ర పోషించాలని తెలిపారు కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు బి.పవన్, సుప్రదీప్, క్రాంతి, శివ,పవన్, విష్ణు, మాధవి, ఝాన్సీ, లక్ష్మీ పాల్గొన్నారు.

## ఎన్నికల హామీలు నెరవేర్చాలని తహసీల్దార్‌కు వినతి పత్రం ఇచ్చిన బీజేపీ నేతలు



**రేవల్లి మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు నెరవేర్చనందున బిజెపి తెలంగాణ రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి పిలుపు మేరకు మంగళవారం స్థానిక తాసిల్దార్ లక్ష్మి దేవి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం రేవల్లి మండల కిసాన్ మోర్చా అధ్యక్షుడు ఎక్కే జంబులయ్య అధ్యక్షతన, బీజేపీ మండల అధ్యక్షుడు అజయ్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్టం లో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాలయాపన చేస్తున్నందని, ప్రభుత్వం ఏర్పడి 200 రోజులు గడుస్తున్నా ఇంకా హామీలు అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నందుకు నిరసనగా తమ రాష్ట్ర నాయకుల పిలుపు మేరకు తహసీల్దార్ కు వినతి పత్రం ఇచ్చినట్టు చెప్పారు.ఈ కార్యక్రమం లో బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి ఒగ్గు పరశురాములు, ఎస్టీ మోర్చా మండల అధ్యక్షుడు మైబూస్, తలుపునూరు బీజేవైఎం మండల అధ్యక్షుడు నరేష్ కార్యకర్తలు వడ్డే రాము, తెలుగు కృష్ణ, బ్రహ్మ చారి పాల్గొన్నారు.

## మోతాదుకు మించి యూరియా, ఎరువులను వాడడం సరికాదు

### - మండల వ్యవసాయ అధికారి నాగార్జున రెడ్డి



**లింగాల, మేజర్ న్యూస్:** రైతులు పంటలకు మోతాదుకు మించి యూరియా ఎరువులను వాడడం సరికాదని మండల వ్యవసాయ అధికారి నాగార్జున రెడ్డి ఉన్నారు. మండలంలోని కొత్తకుంటపల్లి గ్రామ శివారులో ని మొక్కజొన్న పంటలను పరిశీలించి రైతులకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు విచక్షణా రహితంగా అధికంగా యూరియ ఎరువులు వాడడం తగదని అన్నారు. వ్యవసాయ శాఖ సిఫార్సు చేసిన మోతాదు లోనే ఉపయోగించుకోవాలని తెలిపారు.మొక్కజొన్న పంటకు ఒక ఎకరాకు 30 రోజుల దశలో ఒక బస్తా, 45 రోజలకు ఒక బస్తా వాడాలి. రైతులు తెల్సి తెలియక ఎక్కువ వాడుతున్నారు. అధిక మొత్తం లో యూరియ వాడకం వలన పంట ఏపుగా పెరిగి చీడపీడలు ఆశించి నష్ట పరిచే అవకాశం ఉందని, కావున రైతులు వ్యవసాయ అధికారుల సూచనలు పాటించాల్సి కోరారు.

LTIMindtree
saytrees
KOSHER CLIMATE
SayTrees Environmental Trust
#6, 1st Floor, First Cross, Basapura,
Bengaluru (KA) - 560100

PUBLIC NOTICE

LTIMindtree మరియు Saytrees Environmental Trust మరియు KOSHER Climate (India) Pvt Ltd Jo సంయుక్తంగా కలిసి అగ్రోఫారెస్ట్రీ విధానం ద్వారా »»Sustainable Agroforestry Initiative by LTIM in India వాలంటరీ కార్బన్ ప్రాజెక్టును నెలకొల్పనున్నారు. అగ్రోఫారెస్ట్రీ ప్రాజెక్టు నిస్సారమైన భూములను సారవంతంగా చేయుటకు తగిన విధంగా రూపొందించబడింది. ఈ ప్రాజెక్టు సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను (SDGs) చేరుకొనుటలో తోడుపడటమే కాక పలువిధానాలలో రైతు జీవనోపాధిని మెరుగుపరుచుటలో కూడా తోడుపడుతుంది. ఈ ప్లాంటేషన్ ప్రాజెక్టును కార్బన్ క్రెడిట్లను పొందుటకై సర్టిఫికేషన్ పొందే కార్బన్ ప్రాజెక్ట్ గా, వెరిఫైడ్ కార్బన్ స్టాండర్డ్ (VCS), VERRA వద్ద రిజిస్టర్ చేయనున్నారు.ఈ ప్రాజెక్టు నిర్వహణలో భాగంగా ముఖ్యభాగస్వాములైన రైతు సోదరుల అభిప్రాయాలు, సలహాలు, సూచనలను తెలుసుకొనతలచి తేదీ :16/07/2024, సమయం 10:00 a.m సమావేశ ప్రాంగణం: రైతు వేదిక, గట్టు (గ్రామం &మండలం), తెలంగాణ (రాష్ట్రం), India, చిరునామాలో ప్రజాభిప్రాయ సేకరణ సమావేశం నిర్వహించనున్నారు, కావున ఈ ప్రాజెక్టులో భాగస్వాములైన రైతుసోదరులకు మరియు ఇతర ప్రజానీకానికి ఇదే మా సాధరపూర్వక ఆహ్వానం. ఈ కార్యక్రమంపై మరిన్ని వివరముల కోసం దయచేసి దిగువ పేర్కొనబడిన మా ప్రతినిధిని సంప్రదించగలరు. ఈ సమావేశానికి మరియే ఇతర కారణాల వలన హాజరు కాలేని వారు ఈ క్రింద తెలుపబడిన ఈ-మెయిల్/ ఫో. నం. ద్వారా కూడా మీ అభిప్రాయాలను తెలుపగలరు.

సంప్రదించు వివరములు:
పేరు : శ్రీ సి . మనోహర్, E-mail: manohar@saytrees.org,
శ్రీ కే. రాహుల్, e-mail: rahul@saytrees.org
సంస్థ : సేట్రీస్ ఎన్విరాన్మెంట్ ట్రస్ట్ (NGO).

LTIMindtree
saytrees
KOSHER CLIMATE
SayTrees Environmental Trust
#6, 1st Floor, First Cross, Basapura,
Bengaluru (KA) - 560100

PUBLIC NOTICE

LTIMindtree and Say Trees Environmental Trust in association with the Kosher Climate (India) Pvt Ltd is intended to develop a voluntary carbon project on »»Sustainable Agroforestry Initiative by LTIM in India from its Agroforestry interventions. The project will increase the vegetation cover and restore the degraded farmlands and enhance farmers livelihoods. The project will have significant contributions toward several sustainable development goals (SDGs) and livelihoods enhancement opportunities for the local communities. As the community has a significant stake in the overall success of the project, it is essential to record the opinions offered and concerns raised by the stake holders.Therefore, a Stakeholders Consultation (Public Meeting) is scheduled on Date: 16/07/2024;Time:10:00 am; at Venue: Raithu vedika, Ghattu (Village & Mandal), Jogulamba Gadwal D),Telangana (State), India.All concerned farmers and people are invited to attend the meeting. For any clarifications on the project activity, please get in touch with our representative details given below. It should also be noted that people who would be unable to attend this meeting in person can send their concerns to the below E-mail ID,

**Contact details:**
**Name:** Mr. C. Manohar, E-mail: manohar@saytrees.org,
Mr.K.Rahul, email: rahul@saytrees.org
**Organization:** SayTrees Environmental Trust

## మొహర్రం వేడుకలు ప్రారంభం



**మక్తల్ మేజర్‌న్యూస్:** పట్టణంలోని పాత కలేజీ వద్ద ఉన్న మసీదు దగ్గర మొహర్రం వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా హస్సన్ హుస్సేన్ పీర్లను ప్రతిష్టించారు. పది రోజుల పాటు ఉత్సవాలు నిర్వహించనున్నారు. ఈనెల 18వ తేదీ గురువారం తెల్లవారుజామున భక్తుల ఆధ్వర్యంలో అగ్ని గుండం నిర్వహించనున్నట్లు తెలిపారు. పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై విజయవంతం చేయాలని సయ్యద్ హనీఫ్, సుభాష్ జీ, సయ్యద్ ఇస్మాయిల్, అశోక్, జగదీష్ తదితరులు కోరారు.

## ఆర్అండ్‌బి డీఈ దానయ్య మృతి : సంతాపం తెలిపిన మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** ఆర్అండ్‌బిడి ఈ దానయ్య మృతి చెందడంతో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ సంతాపం తెలిపారు. ఆయన మాట్లాడుతూ డీఈ దానయ్య గత 15 సంవత్సరాల వనపర్తి డివిజన్లో ఏఈగా, డిఈగా పనిచేస్తూ ప్రజల యొక్క మన్ననలు పొందాడని, వనపర్తి రోడ్డు విస్తరణలో కీలక భూమిక పోషించి మున్సిపల్ అధికారులకు, విద్యుత్ అధికారులకు ఎంతో సహకరించారని, వనపర్తి నియోజకవర్గం ఎప్పుడు ఆయన సేవలను మరువలేనిదని అలాంటి అధికారిని కోల్పోవడం నిజంగా వనపర్తి ప్రజల దురదృష్టకరమని ఆయన అన్నారు.

## విద్యార్థులకు ఏకరూప దుస్తులు పాఠ్య పుస్తకాలు పంపిణీ



**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని చెన్నారెడ్డి పల్లి గ్రామానికి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఏకరూప దుస్తులు పాఠ్య పుస్తకాలను ఎంఈఓ రాజు నాయక్ పాఠశాల ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ రాజు నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం ఉపాధ్యాయులు కృషి చేస్తారని తెలిపారు ప్రైవేటు విద్యా సంస్థలలో చదివిస్తే అధిక ఫీజుతో సామాన్య ప్రజలకు భారం పడుతుంది అని అన్నారు. అన్ని వసతులు ప్రభుత్వ పాఠశాలలో అందుతుంది అని అన్నారు. విద్యార్థులకు చదువుపై నాణ్యత ప్రమాణాలు పాటించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యా యుడు శ్రీనివాస్ మహేష్ శ్యాంసుందర్ రెడ్డి రాములు గోపాల్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## తప్పుడు సమాచారాలను మానుకోవాలని బిజెపి పార్టీకి టిఆర్ఎస్ పార్టీకి మహిళా సంఘాలు హెచ్చరికలు



**అమ్రాబాద్ మేజర్ న్యూస్ :** తేదీ:08-07-2024 నాడు అమ్రాబాద్ మండల కేంద్రంలో కొంతమంది టిఆర్ఎస్ పార్టీ మహిళ సభ్యులతో బిజెపి నాయకులు అంబేద్కర్ కూడలి వద్ద ధర్నా కార్యక్రమమును నిర్వహించినారు అట్టి ధర్నాను మేము అనగా తిరుమలాపూర్ బికే ఉప్పునుంతల లక్ష్మాపూర్ గ్రామాల మహిళా సంఘం సభ్యులను తీవ్రంగా ఖండిస్తున్నాము మహిళా సమైక్య జాతీయ వాటర్షెడ్ పథకం కింద 86 లక్షలు మంజూరు కావడం జరిగింది వాస్తవమే అయినప్పటికీ అట్టి డబ్బులను గ్రామ మహిళ సమైక్య ఖాతాకు రావాల్సి ఉంది గతంలో మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు తప్పుడు లబ్ధిదారులను ఎంపిక చేసి వారి కార్యకర్తలకు ఇవ్వ సూచించినాడు దానిని మా ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ వ్యతిరేకించి సంబంధిత శాఖ అధికారులతో నూతన మహిళా సంఘాల ఏర్పాటు చేసి వాటి ద్వారా నిజమైన లబ్ధిదారులను గుర్తించడం జరిగింది అది మింగుడు పడక కొంతమంది టిఆర్ఎస్ నాయకు లు గ్రామ మహిళ సంఘాలను రెచ్చగొట్టి వారి చేత ధర్నా చేయించడం సిగ్గుచేటు టిఆర్ఎస్ నాయకులు సంఘాలలోని సభ్యుల వద్ద మూడు వేల రూపాయలు వసూలు చేసి లోన్లు ఇప్పిస్తామని వారిని నెపం చేసిన చరిత్ర వారిది ఇకనైనా బుద్ధి మానుకొని మా ఎమ్మెల్యే చేస్తున్న అభివృద్ధి కార్యక్రమా లను చూసి మీరు మాతో కలిసి రావలసినదిగా హెచ్చరిస్తున్నాం ఇలాంటి తప్పుడు విధానాలను మానుకోవాలని కోరడమైనది మీలాగా గ్రామాల్లోని గొర్ల లోన్లు పశువులలో కుట్టుమిషన్లను నిజమైన లబ్ధిదారులకు చేరకుండా తప్పుడు మార్గంలో వెళ్లజేశారని గుర్తుకు చేస్తున్నాం మీరు చేసిన తప్పుడు పనులను కొద్ది రోజుల్లో ప్రభుత్వం ద్వారా రికవరీ చేపిస్తామని తెలియజేస్తున్నాను. ఇంద్రమ్మ మమత, పెరముల వెంకటమ్మ, చిట్టి, లక్ష్మీ, ధర్జన్, పరమేశ్వరి, కమలమ్మ పాల్గొన్నారు.

# పేద ప్రజల సొంతింటి కల నెరవేర్చడమే లక్ష్యం

### - మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** నియోజవర్గంలోని ప్రతి పేదవాడి సొంతింటి కల నెరవేర్చడమే లక్ష్యంగా కృషి చేస్తున్నట్లు మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత ఉప్పల వెంకటేష్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని మార్చాల గ్రామానికి చెందిన గంజి లక్ష్మయ్య, సాన మౌని కృష్ణయ్య అసంపూర్తిగా ఉన్న ఇంటి నిర్మాణానికి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సిమెంటు, సీకులను, తన అనుచరుల ద్వారా అందజేశారు. ఈ సందర్భంగా ఉప్పల వెంకటేష్ మాట్లాడుతూ పేదరిక నిర్మూలనకు కనీసం ప్రతి ఒక్కరికి కూడు, గూడు, గుడ్డ తప్పనిసరి అని అన్నారు, కల్వకుర్తి నియోజకవర్గం లోని పేద ప్రజలకు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తన వంతుగా అనేక సేవా కార్యక్రమాలతో పాటు ఇంటి నిర్మాణాలు చేపట్టినట్లు ఉప్పల వెంకటేష్ పేర్కొన్నారు, అదేవిధంగా పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి చేయూతనందిస్తున్నట్లు ఉప్పల వెంకటేష్ తెలిపారు, పేద ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వాళ్ళ సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి మండల బిఆర్ఎస్ పార్టీ యూత్ వింగ్ అధ్యక్షుడు, ఉప్పల వెంకటేష్ మిత్ర మండలి సభ్యులు వట్టేపు కిషోర్, మర్చాల మాజీ ఎంపిటిసి కడల సంతోష మల్లేష్ , లబ్ధిదారులు లక్ష్మయ్య, కృష్ణయ్య తదితరులు ఉన్నారు.

# ప్రతి పల్లెకు పల్లె వెలుగు బస్సులు నడుపాలి

### - అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వా) డిమాండ్




**అల్లంపూర్ మేజర్ న్యూస్:** ప్రతి పల్లెకు ఆర్టీసీ బస్సులు నడపాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం( ఐద్వా) జిల్లా కార్యదర్శి నర్మదా అన్నారు. మంగళవారం రోజు మండల పరిధిలోని లింగన్నవాయి గ్రామంలో ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలకు ఉచిత బస్సు అమలు జరిగినప్పటికీ ఇప్పటికీ జోగులాంబ గద్వాల జిల్లాలో కొన్ని గ్రామ లు , కొన్ని మండల కేంద్రాలలో ఇప్పటివరకు కనీస బస్సు సౌకర్యం లేకపోవడం బాధాకరం, గ్రామాలలో గర్భిణీ స్త్రీలు బాలింతలు వృద్ధులు విద్యార్థులు ఇలా అనేక రకాల గ్రామస్తులు ఇప్పటివరకు పల్లె వెలుగులు బస్సులు లేక ప్రైవేట్ వెహికల్స్ లో ప్రయాణం చేస్తు అనేక ఇబ్బందులు పడుతూ చేరుకునే గమ్యానికి సరైన సమయానికి చేరుకోక అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు .ఇప్పుడు వచ్చిన ప్రభుత్వం ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని ఎ గ్రామాలకుబస్సులు లేవో ఆయా గ్రామాలలో పల్లె వెలుగు బస్సులు అందుబాటులో ఉండే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని మహిళా సంఘం డిమాండ్ చేశారు .పల్లె వెలుగు బస్సుల కై ప్రత్యేక ఆందోళన కార్యక్రమాలు చేపడతాము అని జిల్లా కార్యదర్శి నర్మద ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా లింగన్ వాయి గ్రామ కమిటీ నాయకులు %+ఖ% సుజాత , గుమ్మడం రాణి, సుభద్ర, లలిత, గుమ్మడం లక్ష్మి దేవి తదితరులు పాల్గొన్నారు.

# ఊర దేవర సవరమ్మ అవ్వ నెల పూజ సందర్బంగా సందేరాల పోటీలు



**ధరూర్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని నర్సన్ దొడ్డి గ్రామంలో ఊరదేవర సవరమ్మ అవ్వ నెల పూజా సందర్భంగా ఊరిలో సందేరాళ్ల పోటీలు నిర్వహించారు. పోటీలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేసిన మీర్జాపురం రామచంద్ర రెడ్డి గద్వాల జిల్లా బీజేపీ పార్టీ సీనియర్ నాయకులు సందేరాళ్లు పోటీలలో గెలుపొందిన వారికీ బహుమతులను అందజేశారు. 1)మొదటి బహుమతి ప్రదాత మీర్జాపురం రామచంద్ర రెడ్డి సీడ్ ఆర్గానేజర్ 10016/బి రూపాయలు 110 కేజీలు ఎత్తిన కూడ్లురు అంప్పయ్య కైవసం చేసుకోవడం జరిగింది. 2) రెండవ బహుమతి ప్రదాత మీర్జాపురం శ్రీనివాస్ రెడ్డి సీడ్ ఆర్గానేజర్ 6016/- రూపాయలు 108 కేజీలు ఎత్తిన ప్రతాప్, కైవసం చేసుకోవడం జరిగింది. 3) మూడవ బహుమతి ప్రదాత ధర్మారెడ్డి 4016 రూపాయలు 105 కేజీలు ఎత్తిన నిజాం,కైవసం చేసుకోవడం జరిగింది. 4) నాల్గవ బహుమతి ప్రదాత నారాయణ రెడ్డి 2016/-రూపాయలు 100 కేజీలు ఎత్తిన వాన పల్లె దొడ్డి రవి కైవసం చేసుకోవడం జరిగింది. సవరమ్మ అవ్వ జాతర జరుపుకోని నెల రోజులు అయ్యిన శుభసందర్భంగా గ్రామంలో పండగ వాతావరణంగా ఘనంగా జరుపుకున్న గ్రామస్తులు ఈ కార్యక్రమంలో కృష్ణ రెడ్డి,ఉప సర్పంచ్ కుర్వ లక్ష్మన్న ,జగదీష్ గౌడ్, గోవర్ధన్ రెడ్డి, వెంకటేష్ రెడ్డి, సుధాకర్, హన్మంతు,ప్రభాకర్,రమేష్ , చెవిటి సవరన్న,రవి,విజయ్, నాగరాజు ,జయ్యన్న, వీరేష్, బంటురవి, గ్రామా పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# సరళ సాగర్ చెరువు కట్టపై కంపచెట్లను తొలగించండి

### - గ్రామ సభలో అధికారులకు కొన్నూరు గ్రామస్తుల విజ్ఞప్తి





**మదనాపురం, మేజర్ న్యూస్ :** సరళసాగర్ కుడిభాగాన ఉన్న కొన్నూరు కట్టపై కంప చెట్లు విపరీతంగా పెరిగి చెరువు కట్ట తెగిపోయే ప్రమాదం ఉందని అధికారులు వెంటనే స్పందించి చెరువు కట్టపై ఉన్న కంపచెట్లను తొలగించి, చెరువు కట్టను కాపాడాలని కొన్నూరు గ్రామస్తులు అధికారులకు విజ్ఞప్తి చేశారు. మంగళవారం గ్రామంలో జరిగిన గ్రామసభలో రైతులు మాట్లాడుతూ కాలువలో పేరుకుపోయిన పీచు మొక్కలను, ఒండ్రు మట్టిని తొలగించాలని అలాగే ద్వారక నగర్, పెద్ద తండా, నర్సింగపూర్, దుప్పల్లి, అమ్మపూర్, తదితర గ్రామాల మీదుగా చింతకుంట, దేవరకద్ర మండలాల నుంచి ప్రతి రోజు ఎంతో మంది పర్యాటకులు సరళ సాగర్ కుడి భాగం నుంచి వచ్చే దారి వెంట వచ్చి పోతుంటారని పర్యాటకులు ఆయా గ్రామస్తులు ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని కంపచెట్లను వెంటనే తొలగించాలని అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువజన సంఘం సభ్యులు, గ్రామ పెద్దలు కిరణ్, తిరుపతయ్య, కురుమన్న, అచ్యుతరెడ్డి, రఘునాథ్‌రెడ్డి, పెంటన్న, కొండన్న, గోవర్ధన్ రెడ్డి, కృష్ణ, మన్యం, తిరుపతి, తదితరులు ఉన్నారు.

# అన్ని హంగులతో గ్రామాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యం

### - కాంగ్రెస్ రాష్ట్ర యువజన నాయకుడు కాయితి ఆశాదీప్ రెడ్డి



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** అన్ని హంగులతో గ్రామాన్ని అభివృద్ధి చేయడమే తమ లక్ష్యమని కాంగ్రెస్ రాష్ట్ర యువజన నాయకుడు, తాండ్ర గ్రామానికి చెందిన కాయితి ఆశాదీప్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని తాండ్ర గ్రామంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తమ దృష్టికి వచ్చిందని తమ సొంత డబ్బులతో వెంటనే అండర్ డ్రైనేజీ పనులు ప్రారంభించినట్లు ఆశాదీప్ రెడ్డి తెలిపారు, అదేవిధంగా గ్రామంలో ప్రతి కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణ పనులు చేపడుతున్నట్లు ఆయన వివరించారు, గ్రామంలో మౌలిక వసతులు కల్పనకు నిరంతరం కృషి చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు, సమస్యలు లేని గ్రామంగా తీర్చిదిద్దడమే తమ ధ్యేయమన్నారు, తాండ్ర గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేందుకు కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నట్లు ఆయన చెప్పారు, ఇప్పటికే గ్రామంలో అనేక అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టినట్లు ఆశాదీప్ రెడ్డి పేర్కొన్నారు.

## బిజెపి నాయకుల ముందస్తు అరెస్ట్



**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలోని వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విచ్చేస్తున్న సందర్భంగా మండల కేంద్రంలోని బిజెపి నాయకులను ముందస్తు అరెస్టు చేశారు. బీజేవైఎం జిల్లా అధ్యక్షులు పల్లె తిరుపతి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు సురేష్ మాదిగను మంగళవారం ఉదయం అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యటించాలంటే ప్రశ్నించే నాయకులను అక్రమ అరెస్టులు చేసి పర్యటించాలా ప్రజా పాలనలో పోలీసుల పహారాల నిర్బంధాలు ఎందుకు ప్రజా ప్రభుత్వం అంటూ బీరాలు పలుకుతూ ప్రతిపక్ష నాయకులపై ఈ కాంక్షలు ఎందుకని వారు మండిపడ్డారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో నిరుద్యోగులకు మీరు ఇచ్చినటువంటి హామీలను అమలుపరచాలని డిమాండ్ చేశారు.

## ప్రతి సోమవారం ప్రజావాణి

**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** కల్వకుర్తి మున్సిపల్ కార్యాలయంలో ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని కమిషనర్ ఆశ్రిత్ కుమార్ మంగళవారం ప్రకటనలో తెలిపారు. అదేవిధంగా ప్రతి గురువారం పాత మున్సిపల్ కార్యాలయంలో ప్రజావేదిక కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ఆయన వెల్లడించారు. ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులు సత్వరమే పరిష్కరించేందుకు ఈ కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు, మున్సిపల్ కార్యాలయం నుండి పొందవలసిన సేవలపై పట్టణ ప్రజలు ప్రజావాణి, ప్రజా వేదికలో దరఖాస్తు చేసుకోవాలని కమిషనర్ కోరారు.

## అక్రమ కేసులతో న్యాయవాదిని అరెస్టు చేయడం దుర్మార్గం



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** భద్రా చలం బారసోసి యేషన్ సీనియర్ న్యాయవాది కృష్ణ ప్రసాద్ ను తప్పు డు కేసులు పెట్టి పోలీసులు బేడీలు వేసి కోర్టుకు తీసుకురావడం దుర్మార్గపు చర్య అని కల్వకుర్తి బార్ అసోసియేషన్ న్యాయవాదులు తీవ్రంగా ఖండించారు. కల్వకుర్తి బార్ అసోసియేషన్ అధ్యక్షులు కే, వెంకటరమణ, ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ రాజ్ ఆధ్వర్యంలో మంగళవారం కోర్టు ఆవరణలో నిరసన వ్యక్తం చేశారు, ఈ సందర్భంగా పలువురు న్యాయవాదులు మాట్లాడుతూ హంతకులు, దోపిడీదారులను అరెస్టు చేసినట్లు ఓ న్యాయవాదిని అక్రమ కేసులో సంకెళ్లు వేసి కోర్టుకు తీసుకురావడం బాధాకరమన్నారు, పోలీసుల అత్యుత్సాహంపై తీవ్రంగా మండిపడ్డారు, ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని న్యాయవాదులు కోరారు. న్యాయవాదులు జి, వెంకట్ గౌడ్, జయ లక్ష్మీనారాయణ, బి, అమరేందర్, నరేందర్ రెడ్డి, ఎస్, వెంకటేష్, మల్లేష్, జయంత్ కుమార్, ఎముక జంగయ్య, నాగరాజ్, రామ్ గోపాల్, శివకుమార్, శ్రీకాంత్, ప్రశాంత్, ఏ, మల్లేష్, ఏ, శ్రీను, తదితరులు ఉన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి గాయాలు కేసు నమోదు

**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండలం ధర్మ తండాకు చెందిన నార్య నాయక్ కు రోడ్డు ప్రమాదంలో తలకు బలమైన గాయాలయ్యాయి అని భార్య మూడవత్ పార్వతమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై హరిప్రసాద్ తెలిపారు వివరాలు ఇలా ఉన్నాయి. ధర్మ తండాకు చెందిన నార్య నాయక్ జంగమయ్య పల్లి సబ్ స్టేషన్ లో ఆపరేటర్ గా పనిచేస్తున్నాడు అయితే నార్య నాయక్ సైకిల్ పై ధర్మ తండా నుండి బుద్ధారం గ్రామానికి వెళ్లి తిరిగి తాండాకు వస్తుండగా ప్రైవేటు పాఠశాల ఓమ్ని వ్యాన్ డ్రైవర్ గంధం గణేష్ అతి జాగ్రత్తగా వేగంగా వచ్చి వెనక నుండి మోటార్ సైకిల్ ను ఢీకొట్టగా నార్య నాయక్ కు తలకు బలంగా గాయాలయాన్ని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు

## జన్మదిన సందర్భంగా అంగన్వాడి స్కూల్ పిల్లలకు తినడానికి గిన్నెలను పంపిణీ చేసిన కురువ సత్యమ్మ



**ధరూర్ మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో అంగన్వాడి సెంటర్ లో కురువ సత్యమ్మ మనవరాలు కీర్తిశేషురాలు నిఖిత జన్మదిన సందర్భంగా నిఖిత జ్ఞాపకార్థకముగా పిల్లలకు చాక్లెట్స్ గిన్నెలను పంపిణీ కార్యక్రమంలో వీరమ్మ నిఖిత తల్లిదండ్రులు నర్సింలు జయమ్మ కురువ సత్యమ్మ ఆంజనేయులు దశరథ్ ప్రవీణ్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# మత సామరస్యానికి ప్రతీక మొహర్రం

### - లింగాల సర్కార్ సవారులకు ఎంతో విశిష్టత - గ్రామాలలో సంప్రదాయరీతిలో వేడుకలు- పీర్ల చావడీల వద్ద సందడి



**లింగాల, మేజర్ న్యూస్ :** హిందూ ముస్లింల మత సామరస్యానికి ప్రతీకగా పది రోజులపాటు ఎంతో వైభవంగా జరుపుకునే మొహర్రం పండుగ వేడుకలను మండలంలోని వివిధ గ్రామాలలో సాంప్రదాయ రీతిలో భక్తిశ్రద్ధలతో జరుపుకుంటుండంతో పీర్ల చావడీల వద్ద సందడి నెలకొన్నది. ఆదివారం నెలవంక కనిపించడంతో సోమవారం నుండి ఈ ఉత్సవాలు మొదలవ్వగా పీర్ల చావడీల ముందు అలై గుంతతీసి, పీర్ల చావడీలలో పీర్లను ప్రతిష్ఠించే పనుల్లో నిర్వాహకులు నిమగ్నమయ్యారు. అలైగుంత (అగ్ని గుండం) చుట్టూ డప్పు దరువులతో పురుషులు అలైబలై ఆడనుండగా, మహిళలు బొడ్డెమ్మలు కొడుతారు. విషాదానికి గుర్తుగా ముస్లిం మహిళలు మాథంను పాడుతారు. లింగాల మండలంలో పీర్ల పండుగకు చాలా ప్రత్యేకత ఉంది. ముఖ్యంగా లింగాల సర్కారు సవారులకు ఎంతో విశిష్టత కలిగి ఉంది. నైజాం నవాబుల కాలంలో అప్పటి ఇన్స్పెక్టర్ జనరల్ హంకిన్ దొర లింగాల ను సెటిల్మెంట్ గ్రామంగా చేసి దొంగలలో పరివర్తన కొసం,లింగాల అభివృద్ధికి కృషి చేశారు.ఆయన మహ్మదీయుడైన పరమత సహనంతో హిందూ, ముస్లింల ఐక్యతను చాటుతూ ఇరువురి పండుగలను, దైవచింతనతో కూడిన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించి తన లౌకిక తత్వాన్ని చాటినాడని ఆనాటి నుండి ప్రజలు ఇప్పటికీ అభిప్రాయపడుతూన్నారు. అప్పటి సర్కారు పీర్ల చావడికై స్థలం కేటాయించడంతో పాటు పీర్ల పండుగ నిర్వహణ కోసం వ్యవసాయ భూమి కూడా కేటాయించారు. దాంతో ప్రతి ఏడాది మొహరం పండుగ వేడుకలను సర్కారు సవారుల పేరిట జాతరలా జరుపుకునే వారని, పోలీసులు తుపాకులు పేల్చి సైనికుల్లా వందనం చేసిన తర్వాతనే పీర్లు కదిలేవని, గ్రామంలో ఘనంగా ఊరేగించి నిమజ్జనం చేసేవారని ఇప్పటికి పలువురు చెబుతుంటారు. అన్ని రంగాలలో ఎంతో అభివృద్ధి చెందిన లింగాలలో అనాదిగా ఆనవాయితీగా వస్తున్న సాంప్రదాయం ప్రకారం సర్కారు సవార్ల వద్ద వేడుకలు నిర్వహించుకుంటున్నారు. అదేవిధంగా వీటితో పాటు భక్తులూ తమ మొక్కబడుల ప్రాకారం తమ కాలనీలల్లో పీర్ల చావడీలలో పీర్లను ప్రతిష్ఠించుకుని వేడుకలు జరుపుతున్నారు. మండలంలో అంబట్‌పల్లి, అప్పాయి పల్లి, కోమటికుంట,శాయిన్ పేట,రాయవరం,ధారారం,జిలుగుపల్లి తాండ,కొత్తకుంటపల్లి తదితర గ్రామాలతో పాటు మండల పరిధిలోని గ్రామ గ్రామన ప్రజలు ఉత్సవాలను పది రోజుల పాటు ఉత్సహంగా ప్రత్యకంగా జరుపుకుంటారు. బతుకు దెరువు కోసం వలస వెళ్లిన పల్లె ప్రజలు మొహర్రం పండుగకు సొంత ఊర్లకు వస్తారు. వారితో పాటు సుదూర ప్రాంతాల నుండి భక్తులు తరలి వచ్చి మొక్కలు తీర్చుకొవడం ఆనవాయితీగా వస్తోంది. జిల్లాలోని వివిధ ప్రాంతాల ప్రజలు పీర్ల పేర గొర్రెలు, మేక పోతులను నైవేద్యంగా(ఫతీయాలు),మలీజా సమర్పిస్తారు. కోర్కెలు తీరిన వాళ్లు పీర్లకు వెండి, బంగారం గొడుగులు, ఉయ్యాలలు, దట్టీలు సమర్పించుకుంటారు. ఉత్సవాల్లో భాగంగా పీర్ల చావడిల ముందు ఏర్పాటు చేసిన అలాయ్ (అగ్ని గుండం) లోంచి నడిచి వస్తారు. మొహర్రం మాసం ప్రారంభం అయ్యాక 6వ రోజు మద్యరాత్రి అలేబాస్,7వ రోజు మద్య రాత్రి ఇమామ్ ఖాసిం, 8వ రోజు మద్య రాత్రి అలేఅక్బర్ పీర్ల ను లేపి గ్రామాలలో ఉరేగిస్తారు. 9వ రోజు మధ్య రాత్రి 12 గంటలకు చావడీలో ప్రతిష్ఠించిన అన్ని పీర్లనుతో లేపి రాత్రంతా భక్తులూ తిలకిస్తుండగా అలై చుట్టూ ఆడుకుంటారు. 10 వ రోజు మొహరం పండుగను ఎంతో వైభవంగా జరుపుకుంటారు.ఇస్లామిక్ క్యాలెండర్ ప్రకారం సంవత్సరంలో మొదటి మాసం మొహర్రం. ఈ మాసంలో ధర్మరక్షణ కోసం ఎందరో మృతి చెందారని దీనిని విషాద మాసంగా ప్రకటించారు. దీంతో ఈ మాసంలో ఎలాంటి నూతన సంవత్సర వేడుకలు కానీ, శుభకార్యాలు గానీ జరుపరు. మొహర్రం మాసంలోని 9, 10తేదీల్లో ముస్లింలు ఉపవాసం పాటిస్తారు. పిల్లల కోసం మొక్కకున్న భక్తులు లింగాల లోని సర్కారు సవారులలో అజ్రత్ బారీ ఇమామ్,ఛోటే ఇమామ్ లకు మొక్కలు తీర్చుకుంటారు. ఆరోగ్యం బాగుండాలని కోరుకుంటు భక్తులు లాల్ సాబ్ సవారికి మొక్కలు చెల్లించుకుంటారని ముజావర్ ఖాజా తెలిపారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకున్నట్లు సర్కారు సవారుల ఉత్సవ నిర్వాహకులు శ్యామ్, ప్రతాప్, అశోక్, నాగరాజు, శివ,ఎల్లప్ప, ఉసేన్ తదితరులు తెలిపారు.

## వరద నీటి కోసం ముందస్తు చర్యలు చేపట్టిన వనపర్తి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ వాటికి శ్రీధర్





**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని 30వ వార్డులో రాజీవ్ గృహకల్ప జంగిడి పురం, ఐజయ్య కాలనీ ,న్యూటన్ కాలనీలలో వరద నీటి కాలువను మంగళవారం 30 వార్డ్ కౌన్సిలర్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ మున్సిపల్ జెసిబి కంప చెట్లను తొలగించి, పేరుకుపోయిన చెత్తను తొలగించారు. ఈ సందర్భంగా వాటికి శ్రీధర్ మాట్లాడుతూ పట్టణంలో అన్ని వరద నీటి కాలువలను తీయించి ముందు జాగ్రత్త చర్యలు వెంటనే చేపట్టాలని అధికారులను కోరారు. వర్షాలు రావడంతో కాలువ నుండి ఇండ్లలోకి నీరు వచ్చే ప్రమాదాన్ని ముందే పసిగట్టి చర్యలు చేపట్టాలని కోరారు. వర్షాకాలం ప్రారంభమై పది రోజులైనా అధికారులు మున్సిపల్ పాలకవర్గం నిమ్మకు నీరెత్తినట్టు ఉందని ఆయన అన్నారు. ఇప్పటికైనా మేలుకొని అన్ని వరద నీటి కాలువలను శిల్టు లను తొలగించే ప్రక్రియ వేగవంతం చేయాలని ఆయన అధికారులను కోరారు . ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, కాలనీవాసులు పాల్గొన్నారు.

## సైబర్ మోసాల పై ప్రజలకు అవగాహన కల్పించాలి - జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి



**వనపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ :** డయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య పరిష్కరించాలని, బ్లూకోల్ట్స్, నిరంతరం గస్తీ నిర్వహించాలని, సైబర్ మోసాల పై ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి సూచించారు. మదనపూర్ పోలీస్ స్టేషన్ ను మంగళవారం జిల్లా ఎస్పీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ లో ఎంత మంది సిబ్బంది ఉన్నారు, వారు ఏ ఏ విధులు నిర్వహిస్తున్నారో పరిశీలించారు. పోలీస్ స్టేషన్ నుండి రోజు ఎన్ని బ్లూ కోల్ట్స్, పెట్రో కార్స్ విధులు నిర్వహిస్తున్నాయని, పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కడెక్కడ ఎన్ని బిట్స్ నడుస్తున్నాయని తెలుసుకొని పెట్రోలింగ్ నిర్వహిస్తూ దొంగతనాలు జరగకుండా చూసుకోవాలని ఆమె ఆదేశించారు. అనంతరం పోలీస్ స్టేషన్ లోని రికార్డులను, ఫైల్స్ ను పరిశీలించారు. సీసీటీఎన్ఎస్ గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి గ్రామంలోని కూడలిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. నూతన చట్టాల గురించి ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలను తీర్చాలని, ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలని సూచించారు. సిబ్బంది, అధికారులు అందరూ విధులు సక్రమంగా నిర్వహించడం ద్వారానే శాంతిభద్రతలు అదుపులో ఉంటాయని సూచించారు. ప్రస్తుత రోజుల్లో మద్యం సేవించి వాహనాలు నడపడం ద్వారా ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయి కావున ప్రమాదాలను దృష్టిలో ఉంచుకొని పోలీస్ సిబ్బంది అందరూ డ్రంక్ అండ్ డ్రైవ్ చేసే వారిపై పై ఎక్కువ దృష్టి సారించి ప్రమాదాల నివారణకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ శేఖర్ రెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవం : జెండా ఆవిష్కరించిన ఏబీవీపీ నాయకులు



**రాజాపూర్, మేజర్ న్యూస్ :** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ ఆద్వర్యంలో మంగళవారం జాతీయ విద్యార్థి దినోత్సవం సందర్భంగా రాజాపూర్ ముఖ్య కూడలిలో ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జండావిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు ఏబీవీపీ నాయకులు మాట్లాడుతూ...అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ జ్ఞానం, శీలం, ఏకత అనే ప్రధాన సిద్ధాంతాల తో, వ్యక్తి నిర్మాణాన్ని పూర్తి చేసి జతీయ పునః నిర్మాణమే లక్ష్యంగా పని చేస్తుందని, దేశంలో పౌరులంధరు దేశం మనది అనే స్వభావాన్ని పెంపొందించుకోవాలని, ఏబీవీపీ ప్రపంచంలోనే అతి పెద్ద విద్యార్థి సంస్థగా విరాజిల్లితుందని, అనేక రకాల అవకాశాలతో ఏబీవీపీ ప్రతి ఒక్కరికీ ఉపయోగపడే విధంగా రాష్ట్రీయ కళమంచ్, థింక్ ఇండియా, మెడివిజన్, అగ్రివిజన్, అనే ఆయామాల ద్వార ప్రపంచ వ్యాప్తంగా 55 దేశాలలో సేవా కార్యక్రమాలు చేసి దేశభక్తిని పెంపొందించే విధంగా విద్యార్థి పరిషత్ పనిచేస్తుందని అన్నారు. విద్యార్థులంతా భాగస్వామ్యంతో కార్యక్రమాలలో పాల్గొని దేశం కోసం పని చేయాలనీ అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ఏబీవీపీ నాయకులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు ఘన సన్మానం



**గోపాలపేట మేజర్ న్యూస్ :** ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు తప్పవని ఎక్కడికి వెళ్లినా అంకితభావంతో పనిచేయాలని హెచ్ఎం రమాకాంత్ ఉపాధ్యాయులకు సూచించారు గోపాల్పేట మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు వీడ్కోలు ఈ పాఠశాలకు బదిలీపై వచ్చిన ఉపాధ్యాయులకు ఆహ్వాన సత్కార సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఏ పాఠశాలకు వెళ్లిన విద్యార్థులకు మంచి విద్యను అందించాలని కోరారు విద్యార్థులకు విద్యను బోధించే భాగ్యం ఒక ఉపాధ్యాయుడికి ఉంటుందని తెలిపారు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ పి వెంకటమ్మ ఉపాధ్యాయ స్టాఫ్ సెక్రటరీ నటరాజ్ బోరోజు యాదగిరి తదితరులున్నారు అదేవిధంగా మండల పరిధిలోని ఏదుట్ల పాఠశాల ఉపాధ్యాయుల వీడ్కోలు సమావేశం నిర్వహించారు.



**అచ్చంపేట మేజర్ న్యూస్:** మండల పరిధిలోని నడింపల్లి పాఠశాల నుండి మంగళవారం పదోన్నతితో బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయుడు నాగిళ్ల శ్రీశైలంను శాలువా కప్పి పూలమాలవేశ సన్మానించారు. పాఠశాలలో చదువుతున్న చిన్నారి విద్యార్థులు అడ్డుపడి మీరు వెళ్లొద్దు సార్ అంటూ వేడుకుంటున్నారు. పిల్లలఅభ్యర్థనను చూసిన ఉపాధ్యా యుడు బాధతో మళ్లీ వస్తాను అంటూ పిల్లలకు సర్ది చెబుతున్నాడు గత కొన్ని నెలలుగా పాఠశాలలో పనిచేస్తూ విద్యార్థిని విద్యార్థులతో మమేకమై పాఠాలు బోధించిన శ్రీశైలం బదిలీపై వెళ్లడం బాధగా ఉందని అన్నారు.

**ధరూర్ మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలో విధులు నిర్వహిస్తున్న



ప్రధానోపాధ్యాయురాలు పరుమాల రేవతి, ఉపాధ్యాయురాలు నీలవతి బదిలీపై వేరే పాఠశాలకు వెలుతున్న సందర్భంగా ఇతర పాఠశాల ఉపాధ్యాయులు, పాఠశాల విద్యార్థులు శాలువా, పూలమాలలతో సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయ బృందం పాఠశాలలో విద్యాభ్యాసం చేస్తూ, ఎంతో మంచి విషయాలను తెలిపి,పాఠశాలకు రాని పక్షంలో కుడా మా తల్లిదండ్రులకు, మాకు అవగాహన కల్పించి, విద్యాబుద్ధులు నేర్పిన వారి సేవలు అందించారని విద్యార్థులన్నారు. ఉపాధ్యాయులు జ్యోష్ణ, ప్రతాప్ రెడ్డి, కిషోర్ చంద్ర, దేవేందర్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ సరోజమ్మ, శీను రాజు మహేష్ స్వప్న రుతు వజ్రమ్మ విద్యార్థులు తదితరులు ఉన్నారు.



**దామరగిద్ద మేజర్న్యూస్:** జిల్లా పరిషత్ కాన్కుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత కొంత కాలం నుండి పని చేస్తూ నేడు అక్కడ నుండి ఏడు మంది ఉపాధ్యాయులు ఒకే సారి బదిలీ పై వెళ్తున్న సందర్భంగా గ్రామ మాజీ ఎంపీటీసీ బస్వరాజు అట్టి ఉపాధ్యాయులకు పూలమాలలతో శాలువాతో సన్మానించడం జరిగింది కార్యక్రమంలో ఉపాద్యాయులు గ్రామస్తులు పాల్గొన్నారు.

**చిన్న చింతకుంట, మేజర్ న్యూస్ :** సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో



పవిత్రమైనదని జిహెచ్ఎం. పి. రామకృష్ణ అన్నారు మండల పరిధిలోని లాల్ కోట గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఉపాధ్యాయులు విద్యార్థులు గ్రామస్తులు అందరు కలిసి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు వీడ్కోలు బదిలీపై వచ్చిన లాల్ కోట పాఠశాల ఉపాధ్యాయులకు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు ప్రమోషన్ పై వెళ్లిన ఉపాధ్యాయులు తమ తమ అనుభవాలను పంచుకొని విద్యార్థులకు చక్కగా చదువు కొనీ ఉన్నత శిఖరాలకు అవరోధించాలని ఉపాధ్యాయులు విద్యార్థులకు ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది తోపాటు పెద్దలు విద్యార్థులు పాల్గొన్నారు.

## భర్త హత్య కేసులో భార్యకు యావజ్జీవ కారాగార శిక్ష,20వేల రూ.జరిమానా విధింపు



**మరికల్ మేజర్ న్యూస్:** మరికల్ మండలం పెద్ద చింతకుంట గ్రామానికి చెందిన మరాఠి శ్రీనివాసులు వయసు 35 సం.లు అనుమానాస్పదంగా తన ఇంట్లో మరణించినాడు. మృతునికి 6 సం. పాప, 4 సం. బాబు ఉన్నారు.అతని బంధువు అయినా తండ్రి వరుసకు మరాఠీ పరమేశ్వర్ వయస్సు 50 సం.లు అనే వ్యక్తి మృతుని ఒంటిపై ఎలాంటి గాయాలు లేనందున అతని భార్య మరాఠీ సుజాత భర్త శ్రీనివాసులు వయస్సు 31సం. ఆమెకు వేరే వ్యక్తితో అక్రమ సంబంధం ఉన్నందున ఆమెపై అనుమానంతో తేదీ 07.12.2022 నాడు మరికల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చెయ్యగా అట్టి ఫిర్యాదు పై అప్పటి ఎస్సై అశోక్ బాబు ఎఫ్ఐఆర్ నమోదు చేయగా అప్పటి సీఐ శ్రీకాంత్ రెడ్డి చార్జిషీట్ నమోదు చేయగా, అప్పటి సిఐ రామ్ లాల్ ఇన్వెస్టిగేషన్ ప్రారంభించగా సుజాతకు ఇతారులతో అక్రమ సంబంధం ఉన్నందున తనకు అడ్డుగా ఉన్న భర్తకు మద్యం మత్తులో ఉన్నప్పుడు రాత్రి పడుకున్న సమయంలో భర్త మొకంపై దిండు పెట్టి చంపిందని ఒప్పుకొన్నారు. ప్రస్తుత సీఐ రాజేందర్ రెడ్డి, ఎస్ఐ మురళీ ఆదేశాల మేరకు కోర్టు లైజనింగ్ ఆఫీసర్ ఏ ఎస్ ఐ శంకరయ్య, కోర్టు డ్యూటీ ఆఫీసర్స్ బాలఈరప్ప, శ్రీధర్, హనుమంతు సాక్షులను కోర్టులో వరుస క్రమంలో హాజరు పరచగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఆకుల బాలప్ప వాదనలు వినిపించారు. ఈరోజు తేది:09.07.2024 నాడు జిల్లా ప్రధాన న్యాయమూర్తి నేరస్తురాలైన మారటి సుజాత పై నేరం నిరూపన అయినందున నేరస్థురాలుకు యావజ్జీవ కారాగార శిక్షతోపాటు, 20,000 రూ. జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించడం జరిగిందని పేట డి.ఎస్.పి లింగయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కేసులో ఇన్వెస్టిగేషన్ చేసి నేరస్తులకు శిక్ష పడటంలో బాగా పనిచేసిన పోలీస్ అధికారులను, కోర్టు డ్యూటీ ఆఫీసర్లను, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ను డి.ఎస్.పి అభినందిస్తూ త్వరలో రివార్డ్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

## బాల బాలికలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి





**ఎర్రవల్లి మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి మండలంలోని జింకలపల్లి మరియు ధర్మవరం గ్రామాలలో గ్రామస్థాయి బాలల పరిరక్షణ కమిటీ కార్యక్రమాన్ని జిల్లా మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిడిపిఓ సుజాత హాజరయ్యి విసిపిసి యొక్క ముఖ్య ఉద్దేశం గురించి చర్చించారు. అలాగే బాలలు ఎదుర్కొంటున్న సమస్యలు అనగా బాల్యవివాహాలు, బాల కార్మికులు, బాలలపై జరుగుతున్న వేధింపుల గురించి చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ శివలీల, సూపర్వైజర్ దస్తగిరి, స్కూల్ హెచ్ఎం రత్నయ్య, ఉమ మహేశ్వర్, పంచాయతీ సెక్రటరీ శారద, హెల్త్ సూపర్వైజర్ లు శేఖర్, సత్యమ్మ, శ్రీనివాస్, ఏ న్ ఎం భారతి, పరిమిల, గ్రామ అంగన్వాడి టీచర్లు, ఆశ వర్కర్లు మరియు గ్రామ పెద్దలు పాల్గొనడం జరిగింది.

## బాలలు సురక్షిత వాతవరణంలో పెరగాలి



**అయిజ మేజర్ న్యూస్ :** మంగళవారం ఏక్లాస్ పురం గ్రామం, ఐజ మండలం జోగులాంబ గద్వాల జిల్లా, గవర్నమెంట్ ఉన్నత పాఠశాలలో బాలల సంరక్షణ కమిటీ సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమానికీ ముఖ్య అతిథిగా ఎంపీడీఓ ఐజ వెంకటయ్య హాజరై ఉద్దేశించి ప్రసంగించారు, బాల్యం పిల్లల హక్కు అని వారు అందరూ కూడా స్వేచ్ఛా వాతావరణంలో పెరగాలనీ తెలిపారు, చిన్న వయసు నుండి లక్ష్యం పెట్టుకొని చదవాలని సూచించారు. ఆడపిల్లల పై సోదరాబావం తో ఉండాలని తెలిపారు.పిల్లల సంక్షేమం కోసం ప్రభుత్వం ఇంకా కార్యక్రమలు చేస్తుంది అని తేలిపారు.సామాజిక మద్యమం వల్ల పిల్లలు చెడు అలవాట్లుకులోనై అవకాశం ఉన్నది కాబట్టి బాలల అందరూ కూడా కేవలం మంచి విషయాల కోసం మాత్రమే ఫోన్స్ ఉపయింగించుకోవలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎల్లమ్మ, పంచాయతీ సెక్రెటరీ కె.ప్రదీప్, స్కూల్ ప్రధానోపాధ్యాయులు పి.బాబు, ఏ డబ్ల్యుటి టీచర్స్ , ప్రియాంక, పద్మావతి, ఆశా వర్కర్ విజయశాంతి, ఫీల్డ్ అసిస్టెంట్, అంగన్వాడీ టీచర్లు, ఆశాలు గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లా కేంద్రంలో ఘనంగా ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుక




**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** మంగళవారం జిల్లాకేంద్రంలో 76 వ ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో విద్యార్థి సంఘ నేతలు మాట్లాడుతూ, జాతీయ విద్యార్థి దినోత్సవం (అఖిల భారతీయ విద్యార్థి పరిషత్)1949 జూలై 9 న ప్రారంభమైన విద్యార్థి సంస్థ దేశ ఘన చరిత్ర ఆధారంగా దేశ స్వాతంత్ర్యం కోసం బలిదానం అయిన లక్షలాదిమంది పోరాట స్ఫూర్తి కేంద్రంగా వ్యక్తి లో మార్పు కొరకు దేశం కోసం బతకాలి అంటూ వ్యక్తి మారితే వ్యవస్థ,దేశం మారుతది అని నమ్మి జ్ఞానం,శీలం, ఏకత. లలో శక్తి ఉందని భావిస్తూ దేశ పునర్వైభవమే ద్యేయంగా,విశ్వగురువుగా భారత్ మళ్ళీ ప్రపంచ పటాన నిలవడమే లక్ష్యంగా విద్యార్థుల కోసం విద్యార్థుల చేత విద్యార్థులే కలిసి పనిచేసి విద్యారంగసమస్యలు సాదించుకుంటున్నా0 అన్నారు.సామాజిక సమస్యలైనా, అందరితో కలిసి అందరికై ముందుండి పోరాడే విద్యార్థి సంస్థ దేశానికి సరైన నాయకత్వాన్ని అందించే ప్రపంచంలో అతిపెద్ద జాతీయవాద విద్యార్థి సంస్థ అన్నారు.76 వ సంవత్సరంలో అడుగుపెడుతుందని శుభాకాంక్షలు తెలిపి విద్యారంగ సమస్యలపై మరింత పోరాటాలు చేస్తూ జాతీయ సమైక్యతపై కృషి చేస్తామని తెలిపారు. ఎంతోమంది విద్యార్థులను ఉన్నత స్థాయికి ప్రయత్నం నిరంతరం కొనసాగిస్తుందని దేశానికి పటిష్టమైన నాయకత్వాన్ని అందించిందని ఏబీవీపీ ప్రపంచంలోనే మేటి ఉన్నతమైన భావజాలంతో ముందుకు సాగుతుందని ఇదేవిధంగా ముందుకు సాగాలని కొనియాడారు. ఏబీవీపీ యొక్క ధ్యేయ యాత్ర విశేషాలు పంచుకొని విద్యార్థులను ఉత్సాహపరిచారు. పాలమూరు జిల్లా కన్వీనర్ సతీష్ , నగర రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మానస, శివ. జోనల్ ఇన్చార్జిల్ అరవింద్,శివసాగర్. కార్తీక్, నవీన్, భవాని శంకర్,మనీ, శివ, తదితరులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా అయిజలో ఏబీవీపీ 76వ ఆవిర్భావ దినోత్సవం





**ఐజ మేజర్ న్యూస్ :** మున్సిపాలిటీ కేంద్రంలో ఏబీవీపీ 76 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మంగళవారం ముందుగా, ఏబీవీపీ నగర కార్యదర్శి చందు స్వామి వివేకానంద, భారతమాత చిత్ర పటాలకు పూలమాలలు వేశారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెంకటేష్ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది తెలంగాణ ఉద్యమంలో విద్యార్థి పరిషత్ పెద్దన్న పాత్ర పోషించిందని రాష్ట్ర సాధనకు అనేక వినూత్న కార్యక్రమాలు చేసి లు చేసి విద్యార్థి లోకాన్ని, యావత్ తెలంగాణ సమాజాన్ని నిస్వార్థంగా ఉద్యమం వైపు నడిపించిన ఘన చరిత్ర ఏబీవీపీ సొంతమని గుర్తు చేశారు.. కరోనా కారణంగా దేశమంతా ఇండ్లకే పరితమైన పరిస్థితులలో ఏబీవీపీ దేశవ్యాప్తంగా ముందుండి ప్రాణాల ను సైతం లెక్కచేయక సమాజసేవ వారియర్ లుగా పనిచేసిన విషయాన్ని దేశం గుర్తించిందన్నారు. రాబోవు రోజుల్లో కూడా ఏబీవీపీ దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున వినూత్నకార్యక్రమాలు నిర్వహించనుందని తెలియచేశారు అయిజా నగరం లో మహ ర్యాలీ 300 మంది విద్యార్థులతో పాత బస్టాండ్ నుంచి చౌరస్తా వరకు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో పూర్వ నాయకులు సతీష్, ప్రస్తుత నరేష్ పటేల్, మురళి,కార్యకర్తలు శ్రీను,నరేష్, లోకేష్, శ్రీధర్ రెడ్డి, వంశీ, టి. నరేష్, రహీం, విజయ్, సత్య, రాఘవేంద్ర, మార్ఫా, బషీర్, శ్రీహరి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు కొరతతో ఇబ్బంది పడుతున్న విద్యార్థులు

**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండల పరిదిలోని ఎంపి యు ఎస్ వత్తు గుండ్ల పాఠశాలలో కేవలం ముగ్గురు ఉపాద్యాయులు మాత్రమే విధులు నిర్వహిస్తున్నారు విద్యార్థుల సంఖ్యకు ఏమాత్రం సరిపోవడం లేదు దీంతో విద్యార్థుల భవిష్యత్ ఇబ్బందికర పరిస్థితిలో పడే ప్రమాదం ఉందని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు ప్రభుత్వం తక్షణమే పాఠశాల విద్యార్థుల సంఖ్యకు అను గుణంగా ఉపాధ్యాయులను కేటాయించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## వేతనాలు చెల్లించి ఆదుకోండి ప్రభుత్వానికి గ్రామపంచాయతీ సిబ్బంది మొర




**పదర, మేజర్‌న్యూస్:** పదర మండల కేంద్రంలో పరిధిలోని గ్రామపంచాయతీలలో పనిచేస్తున్న సిబ్బందికి వేతనాలు అందక కుటుంబ పోషణ భారమైందని వేతనాలు అందించి ఆదుకోవాలని గ్రామపంచాయతీ సిబ్బంది ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు, ప్రతిరోజు గ్రామపంచాయతీలలో తడి చెత్త పొడి చెత్త వేరు చేసి డంపింగ్ యార్డ్ లో వేస్తున్నామని ఇతర కూలి పనులు చేసుకోవడానికి వీలు ఉండదని గత ఐదు నెలల నుండి వేతనాలు అందకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని గ్రామపంచాయతీ సిబ్బంది ఆరోపిస్తున్నారు, ఈ విషయంపై అధికారులకు ప్రభుత్వానికి విన్నవించిన ఇప్పటివరకు మా వేతనాలు చెల్లించలేదని సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి మాకు రావాల్సిన వేతనాలు చెల్లించి మమ్ములను ఆదుకోవాలని గ్రామపంచాయతీ సిబ్బంది ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఉన్నత విద్యనభ్యసించి తల్లిదండ్రులకు, గ్రామానికి పేరు ప్రతిష్టలు తీసుకురావాలి

- విద్యార్థి పై చదువులకు తూడి ఇన్‌ఫ్రా ఎండి శ్రీనివాస్ రెడ్డి చేయూత
- ఐఐటి విద్యార్థి సాయిరుషిత్‌కు ల్యాప్‌టాప్ బహుకరణ



**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** ఉన్నత విద్యను అభ్యసించి జన్మనిచ్చిన తల్లిదండ్రులకు , స్వంత గ్రామానికి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని తూడి ఇన్ ఫ్రా మేనేజింగ్ డైరెక్టర్ , వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి సోదరుడు పెద్దమందడి మండల కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తూడి శ్రీనివాస్ రెడ్డి ఐఐటి విద్యార్థి సాయిరుషిత్ కు సూచించారు. వనపర్తి జిల్లా రేవల్లి మండలం బండరాయిపాకుల గ్రామానికి చెందిన జలగం భద్రయ్య కుమారుడు జలగం సాయిరుషిత్ ఐఐటి లో 99వ ర్యాంకు సాధించి కాన్పూర్ యూనివర్సిటీలో సీటు దక్కించుకున్నాడు. మంగళవారం హైదరాబాద్‌లోని తూడి శ్రీనివాస్‌రెడ్డిని కలిసిన సాయిరుషిత్ ను అభినందించి, ల్యాప్‌టాప్‌ను బహుకరించారు.

## మద్దిమడుగు హుండీ ఆదాయం 41 లక్షల 88వేల 753 రూపాయలు



**పదర, మేజర్‌న్యూస్:** పదర మండల పరిధిలోని మద్దిమడుగు శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి దేవాలయంలో మంగళవారం నాడు దేవాదాయ ధర్మాదాయ శాఖ డివిజన్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరమ్మ సమక్షంలో ఉండి లెక్కించారు, మూడు నెలలకు సంబంధించిన హుండీ లెక్కించగా 41 లక్షల 88 వేల 753 రూపాయలు, 5 కిలోల 150 గ్రాముల మిశ్రమ వెండి వచ్చినట్లు శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి ఆలయ కార్యనిర్వాహణాధికారి రంగాచారి తెలిపారు, ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరమ్మ, కార్యనిర్మాణాధికారి రంగాచారి, అసిస్టెంట్ జయపాల్ రెడ్డి, ప్రధాన అర్చకులు వీరయ్య శాస్త్రి, బ్యాంకు అధికారులు వాసు, రఘు కేశవ్, భక్తులు తదితరులు ఉన్నారు.

# అనాధ బాలుడిని అక్కున చేర్చుకున్న మాజీ జడ్పీటీసీ రాజశేఖర్ రెడ్డి

- పదవితో సంబంధం లేకుండా సామాజిక సేవ కార్యక్రమంలో పాల్గొంటున్న మాజీ జడ్పీటీసీ
- పేదలను ఆదుకోవడమే లక్ష్యం : మాజీ జడ్పీటీసీ రాజశేఖర్ రెడ్డి





**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** మహబూబ్ నగర్ జిల్లా అడ్డాకుల మండలం బలీదుపల్లి గ్రామానికి చెందిన ఆశా వర్కర్ వరలక్ష్మి గత ఏడాది క్రితం అనారోగ్యానికి గురై మృతి చెందింది. అప్పట్లో ఆశా వర్కర్ వరలక్ష్మి అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా అడ్డాకుల జడ్పీటీసీ నల్లమద్ది రాజశేఖర్ రెడ్డి బాధితురాలిని ఆసుపత్రిలో పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. అయినప్పటికీ దురదృష్టవశాత్తు మృతి చెందింది. ఒక కార్యక్రమానికి బలీదు పల్లికి వచ్చిన జడ్పీటీసీకి ఆశా వర్కర్ కుమారుడి గురించి గ్రామస్తులు వివరించగా చిన్న వయసులో తల్లి దూరం కావడం బాధకరమని ఆ చిన్నారి అరుణ్ ను మంచి పాఠశాలలో చదివించాలని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఆయన ఇచ్చిన మాట ప్రకారం మంగళవారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ యువ నాయకుడు శ్రీధర్ చిన్నారి అరుణ్ ను తీసుకువెళ్లి వెల్టూరు లీడర్స్ స్కూల్ లో చేర్పించారు. పదవితో సంబంధం లేకుండా ప్రజా సేవే పరమావదిగా భావించి పేదలకు మాజీ జడ్పీటీసీ నల్లమద్ది రాజశేఖర్ రెడ్డి అండగా నిలుస్తున్నారని దేవరకద్ర నియోజకవర్గంతో పాటు అడ్డాకుల మండలంలో ఎంతో మంది అభాగ్యులను అక్కున చేర్చుకుని ఆర్థికంగా సామాజికంగా వారికి అండగా నిలుస్తున్నారని బలీదుపల్లి గ్రామస్తులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు నరసింహ, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు. – పేదలను ఆదుకోవడమే లక్ష్యం : కష్టాలలో ఉన్న పేదలను ఆదుకోవడమే తన లక్ష్యమని అడ్డాకుల మాజీ జడ్పీటీసీ నల్లమద్ది రాజశేఖర్ రెడ్డి తెలిపారు. ఎంతో మంది విద్యార్థులు, యువత కు ఉన్నత చదువులు చదువుకోవాలని ఆశయం ఉన్నప్పటికీ పేదరికం వల్ల ఎంతో మంది చదువును కొనసాగించలేకపోతున్నారని, వారిని ముందుకు నడిపించడమే తన కర్తవ్యమని ఆయన తెలిపారు. పేదలు అన్ని రంగాలలో అభివృద్ధి సాధించాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# విద్యార్థులు అన్ని రంగాలలో రాణించాలి

- నూతన భవన నిర్మాణానికి కృషి చేస్తా : ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి





**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్:** ప్రభుత్వ కళాశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు అన్ని రంగాలలో రాణించాలని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా అందజేసిన పాఠ్యపుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే రోజులలో కళాశాలకు నూతన భవనాన్ని మంజూరు చేసి నిర్మిస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగానికి పెద్దపీట వేయడంతో పాటు ప్రభుత్వ కళాశాలలో పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులను ప్రోత్సహించేందుకు ఉచిత పుస్తకాలతో పాటు అనేక సౌకర్యాలను కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించిన ఎందరో విద్యార్థులు నేడు ఉన్నత శిఖరాలకు చేరుకొని రాజకీయ ఉద్యోగ రంగాలలో రాణిస్తున్నారని వారిని ఆదర్శంగా తీసుకొని విద్యను కొనసాగించాలని కోరారు. పాఠశాల కళాశాల విద్యపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా దృష్టి సారించడం జరిగిందని ప్రత్యేకంగా సమీక్ష సమావేశాలను ఏర్పాటు చేసి రాబోయే బడ్జెట్ సమావేశాలలో నిధులను మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చే పేద విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని కళాశాలలో ప్రత్యేక ఏర్పాట్లు చేయడం జరుగుతుందని ఉపాధ్యాయులు విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ అనసూయ, ఇంటర్మీడియట్ నోడల్ అధికారి వెంకటరమణ, సీనియర్ ఆధ్యాపకులు బగవేణి నరసింహులు, కౌన్సిలర్లు కొత్త శ్రీనివాసులు, రాజు, నిజాం తో పాటు ఆధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## బాల కార్మికుడిగా గుర్తించి బడిలో చేర్పించిన ఉపాధ్యాయులు



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అమ్రాబాద్ మండలం పిటిజి మన్ననూరు వారి ఆదేశాల మేరకు మంగళవారం పెద్ద కొత్తపల్లి మండలం కొత్త యాపట్ల గ్రామానికి చెందిన నిమ్మల నరసింహ కుమారుడు నిమ్మల లింగస్వామి గత రెండు నెలలుగా గొర్రెల కాపరిగా కురువ పాండు వద్ద పనిచేస్తున్న విషయాన్ని తెలుసుకుని ఆ పిల్లవాడిని బాల కార్మికుడిగా గుర్తించి వారి గ్రామానికి వెళ్లి తీసుకువచ్చి అచ్చంపేట ఆశ్రమ పాఠశాలలో చేర్పించి స్కూల్ యూనిఫామ్, బూట్లు, పాఠ్యపుస్తకాలు ఆట వస్తువులు, నోటి పుస్తకాలు అందించే పాఠశాలలో చేర్పించడం జరిగిందని, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు యు మల్లేష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏటీడీవో యాదమ్మ డిప్యూటీ డివో శేఖర్, టీఎస్ టి డబ్ల్యూ అసోసియేషన్ అధ్యక్షులు బయన్న, ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లేష్ ఉన్నారు.

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా :
హన్వాడ, అడ్డాకుల, భూత్పూర్, మూసాపేట, కౌకుంట్ల

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757